AIJRELPLS VOLUME 8, ISSUE 5 (2023, SEP/OCT) (ISSN-2456-3897)ONLINE
Anveshana's International Journal Of Research In Education, Literature, Psychology And Library Sciences

# బలివాడ కాంతారావుగారి రచనారంభం-సాహిత్యసేవ

**KIRANMAI NAGAPURI**
Research Scholar
Dept of Telugu
Sunrise University, Alwar

**DR. G. YOHAN BABU**
Research supervisor
Dept of Telugu
Sunrise University, Alwar

**నైరూప్య:**
బలివాడ కాంతా రావు ఒక అత్యంత ప్రముఖ తెలుగు సాహితి. అతను ఒక వ్యాసంతో ప్రారంభించాడు మరియు అతని సాహిత్య పాఠాన్ని గూగుల్ చేస్తుంది. అతని వ్యాసాలు, గ్రంథాలు, పద్యాలు, నాటకాలు, మరియు సంబంధిత సాహిత్య ప్రకటనలు సాహిత్య ప్రేములను తనిఖీ చేస్తాయి. అతని రచనలు సాహిత్య పరిశ్రమలో ఒక వెలువడి చేస్తాయి, ప్రస్తుత తెలుగు సాహిత్య రంగంలో విశేషమైన స్థానం నిలుస్తుంది. 'బలివాడకాంతారావు సామాజికజీవన చిత్రణ నవలలు పరిశీలన' అన్న పరిశోధనాంశం సమగ్ర విశ్లేషణలు, సంపూర్ణ పరిశోధనా విలువలు కలిగిన సిద్ధాంత గ్రంథం. ఆరువిభాగాలు లేదా ఆరు అధ్యాయాలుగా విభజించబడిన ఈ సిద్ధాంత గ్రంథంలో ఒకపక్క బలివాడ కాంతారావు సామాజిక జీవనచిత్రణ నవలలకు సంబంధించిన సమగ్ర విశ్లేషణ చేస్తూనే మరోపక్క సిద్ధాంత గ్రంథ రచనాపరంగా పాటించవలసిన 'రీసెర్చ్ మెథడాలజీకి సంబంధించిన అన్ని అంశాలు పూర్తిగా పాటించబడిన గ్రంథంగా పేర్కోవచ్చు. బలివాడ కాంతారావు జీవనానికి సంబంధించిన రేఖామాత్ర పరిచయాంశాలు ఇందులో సంక్షిప్తంగా పొందుపరచబడ్డాయి. ఈ పరిశోధనపట్ల ప్రేరణ కలిగించిన ఎన్నో అంశాలతోపాటు పరిశోధనాపరిధిని ఎంతవరకు నిర్ణయించుకోవచ్చో, గతంలో జరిగిన పరిశోధనలతోపాటు భవిష్యత్తులో జరుగదగిన పరిశోధనకు సంబంధించిన అంశాలు పొందుపరచబడ్డాయి.

**పరిచయం:**
బలివాడ కాంతా రావు ఒక తెలుగు సాహితిగా చాలా ప్రముఖుడు. అతను వ్యాసం నుంచి ప్రారంభించి వివిధ రచనలు చేస్తున్నాడు. అలాగే, అతను సాహిత్యంలో ఒక ప్రముఖ పాత్రను అభివృద్ధించినట్లు మరియు అతని రచనలు తెలుగు సాహిత్య చరిత్రలో విశేష స్థానం పొందివేశాయి. ఈ సాహిత్య ప్రపంచంలో అతని కథలు, నవలలు, పద్యాలు మరియు సాహిత్య రచనలు వెలువడిస్తున్నాయి. అతను సాహిత్య కలలకు మరియు ప్రేమకు మనవి చేసే ప్రతిభావంతుడు.

**బలివాడకాంతారావు జీవన ప్రవంతి :**

బలివాడ కాంతారావు నవలా రచయితగా ఎంత ప్రసిద్ధులో కథానికా రచయితగా అంతకంటే ప్రసిద్ధులు. తన కథలకు కానీ నవలలకు కానీ కథాప్రాంతం ఎక్కువగా కళింగాంధ్ర (విశాఖపట్నం, శ్రీకాకుళం - విజయనగరం జిల్లాలు) ప్రాంతం ఇతివృత్తాలు ఎక్కువభాగం ఈ ప్రాంతానికి సంబంధించిన జనజీవన విధానానికి సంబంధించినవేనని చెప్పవచ్చు.

**బాల్యం-విద్యాభ్యాసం**: బలివాడ కాంతారావుగారి స్వగ్రామం శ్రీకాకుళం జిల్లాలోని మడపాం గ్రామం. 1927 జూలై 3న బలివాడ సూర్యనారాయణ, రమణమ్మ దంపతులకు ప్రధమ సంతానంగా వీరు జన్మించారు. సూర్యనారాయణ వృత్తి విద్యాబోధన. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పదవీ విరమణ పొందారు. ఒక పక్క ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూనే మరోపక్క వ్యవసాయం కూడా చేశారు.

బలివాడ కాంతారావుగారు తన అయిదో ఏట 1932లో స్వగ్రామంలోనే పాఠశాల విద్యలో ప్రవేశించారు. నాలుగోతరగతి వరకూ ఆడుతూ, పాడుతూ అక్కడే చదివారు. తండ్రి స్వయంగా ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయుడైనందువల్ల ఆయన నిర్వహణలోనే ప్రాథమిక విద్య పూర్తి (నాలుగో తరగతివరకే) చేశారు. ఆయా విషయాలు వారి మాటలలోనే ఇలా ఉన్నాయి. "మా ఊరు శ్రీకాకుళం జిల్లాలో మడపాం గ్రామం. నేను పెరట పశ్చిమవైపు ఉన్న లోగిలిలోని గదిలో పుట్టానట. కాలక్రమేణా వంశధార నది పొంగి (మడపాంగ్రామం వంశధార నది ఒడ్డున ఉంది) ఆ ఆ నదీగర్భంలో చేరుకుంది. పొలాల్లో పరిగెత్తుతూ, నదిలో యీదుకుంటూ, తోటల్లో చెట్లను ఎక్కి గెంతుతూ స్వేచ్ఛావాతావరణంలో నా తొమ్మిదోయేట (నాలుగోతరగతి) వరకు అక్కడే పెరిగాను. నా ప్రాథమికవిద్యకు తొలిగురువు మా నాన్న సూర్యనారాయణగారైతే, మలిగురువు నాకు ఇంగ్లీషు నేర్పిన పోలుమహంతి సూర్యనారాయణగారు. ఇద్దరి సూర్యుల ప్రభావంకన్నా తాతయ్య రామమూర్తి చెప్పిన అంశాలపై గురి హెచ్చుగా ఉ ఒండేది. రాత్రి సమయాలలో రామాయణ, భారత కథలు చెప్పడంతోబాటు నక్షత్రమండలం చూపించి గ్రహాలకు సంబంధించిన గాథలు చెబుతుండేవారు" అని వారే స్వయంగా చెప్పడంవల్ల వారి బాల్యజీవితానికి సంబంధించిన కొన్ని ముఖ్యాంశాలు అర్థమవుతున్నాయి. తాతగారిదగ్గర నక్షత్రమండలం గురించిన విశేషాలు వినడం భవిష్యత్తులో కాంతారావుగారు హోరోస్కోపిస్ట్ (హస్తసాముద్రికవేత్త)గా రూపుదిద్దుకోడానికి బాల్యంలోనే బీజాలు పడ్డాయని చెప్పవచ్చు.

**బలివాడకాంతారావు స్మారకఅవార్డు**

సాహిత్యాభిమాని మరియు చార్టెడ్ అకౌంటెంట్ శ్రీ డి.ఎస్.వి. గోపీకృష్ణగారు (బలివాడకాంతారావుగారి మూడో అల్లుడు) తమతండ్రి పేరుతో 'భారతనిధిఫౌండేషన్' అనే ఓ స్వచ్ఛందసంస్థని ప్రారంభించి, దానిద్వారా కొన్ని సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. వారు 2015 నుంచి బలివాడ కాంతారావుగారి పేరుతో ప్రతిసంవత్సరం కథానికల పోటీజరిపి అందులో ఉత్తమకథానికకి అవార్డు ఇవ్వడం మొదలుపెట్టారు. ఉత్తమ కథానిక అవార్డుతోపాటు ద్వితీయ, తృతీయ బహుమతులు కూడా ఇస్తున్నారు. ప్రతిసంవత్సరం బలివాడకాంతారావుగారి జయంతినాడు (జూలై 3న)

ఓ సభ నిర్వహించి అందులో అవార్డులను ప్రదానం చేస్తున్నారు. 2015లో ప్రసిద్ధ సినీ గేయరచయిత శ్రీ భువనచంద్రగారు రాసిన 'బ్రతకాలి' కథానికకి ప్రథమ బహుమతి లభించింది. విహారిరాసిన 'ఇదిజవాబు' కథకు రెండో బహుమతి రాగా, సలీం రాసిన 'బొడ్డుతాడు ' కథానిక మూడో బహుమతి పొందింది. ఇవికాక ఇదేసంవత్సరం మరోరెండు కన్సొలేషన్ బహుమతులు కూడా ఇచ్చారు.

ఈ సమయంలోనే పోటీకి వచ్చిన రెండువందల కథలలో ఇరవైకథలను ఎన్నికచేసి 'బలివాడకాంతారావు స్మారక కథానిక సంకలనం - 2016' శీర్షికన ఓ సంకలనం ప్రచురించారు. తరువాత అనివార్య కారణాలు మరియు కోవిడ్ కారణంగా కొన్ని సంవత్సరాలపాటు బలివాడ కాంతరావు పురస్కార ప్రదానాలకి అంతరాయం కలిగింది. కోవిడ్ అనంతరం తిరిగి పురస్కార ప్రదాన కార్యక్రమం ప్రారంభమయ్యింది. 2021 సంవత్సరానికిగాను ప్రసిద్ధ రచయిత శ్రీ అట్టాడ అప్పలనాయుడుగారికి, ప్రసిద్ధ రచయిత్రి డా|| చాగంటి తులసిగారికి పురస్కారాలు ప్రదానం చేయబడ్డాయి.

**బలివాడకాంతారావు సాహిత్యసంస్థలలో సభ్యత్వం :**

1949 సంవత్సరంలో ఎం.జి.కె అధ్యక్షతన విశాఖరచయితల సంఘం (విరసం) స్థాపించబడింది. అందులో ప్రథమంగా సభ్యత్వం పొందిన రచయితలలో కాంతారావుగారు ఒకరు. విశాఖ రచయితల సంఘానికి వీరు కొంతకాలం ఉ పాధ్యక్షులుగా సేవలు అందించారు. ఆ సమయంలో యువరచయితల్ని బాగా ప్రోత్సహించారు. దీంతోపాటుగా విశాఖ రచయితలు 1980లలో ఓ మంచి కార్యక్రమాన్ని చేపట్టారు. అదేమిటంటే విశాఖ రచయితల సంఘంలోని రచయితలు అందరూ 'నేనెందుకు రాస్తున్నాను' శీర్షికన రచనలపరంగా వాళ్ళ వాళ్ళ అభిప్రాయాల్ని వ్యాసరూపంలో తెలియజేశారు. వాటన్నింటిని ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగుశాఖ ఆచార్యులు డా|| అత్తలూరి నరసింహారావుగారి సంపాదకత్వంలో పుస్తకరూపంగా ప్రచురించబడ్డాయి. ఈ పుస్తకం చాలామంది భావికవి, రచయితలకు చక్కని కరదీపికగా ఉపయోగపడుతుందని చెప్పవచ్చు. విశాఖ రచయితలు 1950నుండి తమసంఘం తరపున ప్రత్యేకసంచికలు ప్రచురించడం మొదలుపెట్టారు. బలివాడకాంతారావుగారు ఆ సంఘంలో సభ్యుడిగా కొనసాగుతూనే ఉద్యోగరీత్యా ముంబై, ఢిల్లీ, గోవా మొదలైన ప్రదేశాలలో ఉద్యోగం చేస్తున్నప్పుడు ఆయా ప్రాంతాలలో ఉండే తెలుగుసాహిత్య సంస్థలలో కూడా సభ్యత్వం కలిగిఉన్నారు. అంతేకాకుండా ఆయాసంస్థలు ప్రచురించిన ప్రత్యేకసంచికలలో కాంతారావుగారి కొన్ని రచనలు ప్రచురించబడ్డాయి. ఈ విధంగా చూస్తే బలివాడకాంతారావుగారి రచనలు ఆంధ్రపాఠకలోకమే కాకుండా ఆంధ్రేతర ప్రాంత పాఠకులు కూడా చదివి ఆనందించడానికి అవకాశం కలిగిందని చెప్పవచ్చు.

**పరిశోధనాపరిధిలోకి రాని నవలల నవలాసంగ్రహాలు**

**గోడమీదబొమ్మ**: రంగయ్య - నరసమ్మలు పుణ్యదంపతులు. ఆ దంపతులకు ఒక్కగానొక్క సంతానం భద్రం. రామం, పార్వతి అన్నాచెల్లెళ్లు. బాల్యంలో ఉన్నప్పుడే తల్లిదండ్రులు మరణిస్తారు. మేనమామ, మేనత్తలైన రంగయ్య, నరసమ్మలు వాళ్లని పెంచి పెద్దచేస్తారు. రామంని చదివించి, ఉద్యోగస్తుడ్ని చేసి, జానకి అనే యువతితో వివాహం జరిపిస్తారు. కొడుకు భద్రానికి మాత్రం మేనకోడలు పార్వతితో పెళ్ళి

జరిపిస్తాడు. రామం పెళ్ళి సమయంలో తన ఆస్తిలో రామంకు కూడా కొంతవాటా ఇస్తానని మాటిచ్చి అలాగే చేస్తాడు రంగయ్య. ఇలా వాటా ఇవ్వడం భద్రంకి నచ్చదు. ఇంట్లో అందరి మీద కోప్పడతుంటాడు. ఉమ్మడి కుటుంబంలో అందరూ కలిసే ఉ న్నా అన్న రామంతో మాట్లాడవద్దని భార్య పార్వతిని కట్టడి చేస్తాడు భద్రం. బావ, బావమరుదులంతా కలిసే పెరిగి, పెద్దవారయ్యారు కదాని రంగయ్య ఆలోచిస్తే, ఆయన ఆలోచనని సొంతకొడుకు భద్రం వ్యతిరేకిస్తాడు. దానికి తగ్గట్టు జానకి తల్లి సుందరమ్మ రంగయ్య ఇస్తానన్న ఆస్తివాటాని అడిగి యిప్పించుకోమని అల్లుడు రామంని తొందరపెడుతుంటుంది. దాంతో రాము చాలా మనోవేదనకు గురౌతాడు. రామం మనోవేదనని భార్య జానకి అర్థం చేసుకున్నా అత్త సుందరమ్మ మాత్రం తనమాట తనదే అంటుంది. ఇంతలో రంగయ్య అనారోగ్యంతో మరణిస్తాడు. మరణించేముందు వీలునామా రాస్తాడు. ఆ వీలునామాలో మేనల్లుడు రామంకు కూడా ఆస్తిలో కొంతవాటా రాసి ఉంటుంది. ఆస్తి విషయంలో భద్రం చేస్తున్న కోపపుపనులు చూచి రామం బాగా ఆలోచించుకుంటాడు.

**ప్రవాహం**: నవలలో కథంతా ఓ తాగుబోతు కుటుంబానికి చెందింది. ఒకానొక తల్లిదండ్రులకు భీమయ్య, నరసింహులు, ప్రకాశరావు అనే ముగ్గురు సంతానం. తండ్రి మరణానంతరం భీమయ్య టాక్సీ నడుపుతూ కుటుంబాన్ని నెట్టుకొస్తుంటాడు. నరసింహులు ఐటిఐ చదువుతూ చదువు మధ్యలో ఆపేస్తాడు. భీమయ్య ప్రకాశరావుని బాగా చదివించి, మంచి ప్రభుత్వ అధికారిని చెయ్యాలని అనుకుంటాడు. ఈ లోపల అతను తాగుడుకు బానిస అవుతాడు. ప్రకాశరావు బాల్యంనుంచి కూడా ఓ ఆదర్శవ్యక్తిగా తయారవాలని కలలుకంటుంటాడు. ఇలా వుండగా ఓ రోజు భీమయ్య ఎవరో విదేశీయుల్ని రక్షించే సందర్భంలో తను ప్రమాదానికి గురై మరణిస్తాడు. దాంతో కుటుంబభారం ప్రకాశరావు మీద పడుతుంది. మేనమామ ప్రోద్బలంతో ఓ గుమస్తా ఉద్యోగంలో చేరతాడు ప్రకాశరావు. దాంతో ఉన్నత చదువు, ఆదర్శభావాలూ దూరమౌతాయి. ఉద్యోగంలో చేరిన ప్రకాశరావు తన భవిష్యత్తు బంగారంగా ఉండాలనీ, మంచి అందగత్తె భార్యగా రావాలని కలలు కంటుంటాడు. ప్రకాశరావు తల్లి తను ఎప్పుడో ఓ మిత్రురాలికి మాట ఇచ్చానని ఓ అందవికార యువతిని ప్రకాశరావుకు బలవంతంగా అంటగడుతుంది. ఆ యువతిపేరు దేవమ్మ. దేవమ్మ కుటుంబంలోని అందరి మనసుల్ని చూరగొంటుంది ఒక్క భర్త ప్రకాశరావుది తప్ప. ఇదే సమయంలో సహోద్యోగి రూపంలో చిన్ననాటి స్నేహితురాలు ప్రమీల దగ్గరవుతుంది. ప్రకాశరావు ప్రమీలతో చనువుగా వ్యవహరిస్తుంటాడు.

**సంపంగి**: నవలలో ముఖ్యపాత్ర సంపంగి. ఆమె ప్రియుడు నరహరి. నరహరి తల్లిపేరు దేముడమ్మ. దేముడమ్మ భర్త జమీందారు వంశస్థుడు. అతను ఉ న్న ఆస్తులన్నీ తన జలసాలకు, సుఖాలకు వెచ్చించడంవల్ల అతను మరణించే సమయానికి భార్యాబిడ్డలకు ఎలాంటి ఆస్తులు మిగిలించకండా పోయాడు. అతని మరణానంతరం అయిదుమంది సంతానాన్ని పెంచి పెద్ద చెయ్యలేక దేముడమ్మ అయిదుమంది సంతానంతో తనూ కలసి ఆత్మహత్య చేసుకోబోతుంటుంది. సన్నివేశం చూచిన నానయ్యతాత అనే ఓ వ్యవహారదక్షుడు ఆమెను వారించి, ఆత్మహత్య మంచిది

కాదనిచెప్పి వాళ్ళ కుటుంబం గౌరవంగా బతికే ఉపాయం చెబుతాడు. అందులో భాగంగా తను ఎలా సంపాదిస్తున్నాడో ఆ మార్గాన్నే అనుసరించమని సలహా ఇస్తాడు.

**నాలుగుమంచాలు**: ముఖ్యపాత్ర సూర్యం దిగువ మధ్యతరగతి కుటుంబంనుంచి వచ్చిన యువకుడు. చిన్నపాటి చదువుతో ఓ గుమస్తా ఉద్యోగం సంపాదించుకుంటాడు. చాలీచాలని ఆదాయంతో తల్లిదండ్రుల్ని, తోబుట్టువుల్ని పోషించుకుంటూ వస్తుంటాడు. సూర్యం మనసు ఆత్మన్యూనతాభావం కలిగింది. తనను చిన్నప్పటినుంచే అందరితో 'మంచివాడు' అనిపించుకోవాలని ఆరాటపడుతుంటాడు. ఈ బలహీన మనస్కుడు విశాల అనే యువతిని ప్రేమిస్తాడు. సూర్యంఇంటికి దగ్గరలోనే విశాల వాళ్ళ ఇల్లు. తల్లిదండ్రుల సంప్రదాయాచరణ చూచి విశాలని ప్రేమించిన విషయం ఇంట్లో చెప్పడు. కాని విశాలని వేచి ఉండమని చెబుతుంటాడు. సూర్యం పరిస్థితి ఎలా ఉందంటే విశాల ప్రేమను వదులుకోనూ లేడు. అలాగని విశాలను వివాహం చేసుకొనడానికి మాత్రం జంకుతుంటాడు. సూర్యంకోసం ఎదుర చూచి చూచి విశాల శ్రీనివాస్ అనే యువకుణ్ని వివాహం చేసుకుంటుంది. శ్రీనివాస్తో కాపురం చేయదు. అయినా శ్రీనివాస్ విశాలను చాలా బాగా చూచుకొంటుంటాడు. విశాల వివాహం చేసుకొన్న విషయం తెలుసుకొన్న సూర్యం మనసులో బాధపడతాడు తప్ప ఎలాంటి ప్రయత్నం చేయలేదు.

**ఇదేదారి** : రఘురామయ్య మంచి సంగీత విద్వాంసుడు. అతనికి కేశవ, స్వర్ణ ఇద్దరు సంతానం. బాల్యంలోనే తండ్రి రఘురామయ్య మరణించడంతో అన్నాచెల్లెళ్లు మేనమామ శ్రీకంఠందగ్గరకు వెళ్తారు. శ్రీకంఠం జమిందారు భూపతి ఆస్థానంలో కవి. అతని భార్య కాళింది పరమగయ్యాళి. శ్రీకంఠం మేనల్లుడు కేశవని ప్రయోజకుడ్ని చేయాలని చూస్తుంటే, భార్య పడనియ్యదు. శ్రీకంఠం ఆస్థాన నర్తకి రాజితంతో సంబంధం పెట్టుకొంటాడు. వేరే ఇంట్లో కాపురం పెడతాడు. ఈ విషయం ఊరంతా పాకి జమిందారుకి తెలుస్తుంది. దాంతో శ్రీకంఠం ఉద్యోగం ఊడిపోతుంది. రాజితం, శ్రీకంఠం ఓ బిడ్డని పెంచుకొంటుంటారు. ఆ బిడ్డకు పారిజాతం అని పేరు పెట్టుకుంటారు. కేశవ చెల్లి స్వర్ణ ఒకరోజు చెరువులో పడి మరణిస్తుంది.

**ఇదే స్వర్గం - ఇదే నరకం** : ఓ మధ్యతరగతి కుటుంబీకుడికి నలుగురు మగపిల్లలు సంతానం. అందులో నాలుగోవాడు కాంతయ్య పుట్టుకతో గుడ్డివాడు. కాంతయ్య తండ్రి తాలూకాఫీసులో ఉద్యోగి. చాలా నిజాయితీపరుడు. కాంతయ్యకు కళ్ళు వచ్చే అవకాశముందేమోనన్న ఆశతో ఎంతోమంది స్పెషలిస్ట్లకు చూపించి ఎంతోడబ్బు ఖర్చు పెడుతుంటారు. ఏ డాక్టర్ కూడా కాంతయ్యకు చూపు వచ్చే అవకాశం లేదంటాడు. కాంతయ్యని స్కూల్లో చేర్పిస్తాడు తండ్రి. ఆటల విషయంలో కాంతయ్యని కొంతమంది విద్యార్థులు హేళన చేస్తారు. కాంతయ్య మనసువేదనకు గురైనా తరువాత్తరువాత కష్టపడి చదివి, అందరిలా పైకి రావాలన్న కసి మనసులో పెరుగుతుంది. దాంతో బాగా చదివి పైకొస్తుంటాడు. సాటి విద్యార్థులతో ఆటల్లో కూడా ముందుంటుంటాడు. కాంతయ్య తండ్రి నిజాయితీ అతనిని నిరుద్యోగిని చేస్తుంది. ఒకపక్క కటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా చదువు విషయంలో తండ్రి కాంతయ్యకు ఎలాంటి లోటు రానివ్వడు. ఒకరోజు వాళ్ళ ఊళ్ళోనున్న మంత్రాలమరిడి దగ్గరకు వెళ్ళి

కాంతయ్యకు కళ్ళు చూపిస్తే, ఆవిడ కాంతయ్యకు ముప్పయ్యో ఏట కళ్ళు వస్తాయని చెబుతుంది. ఆ ఆశతో కాంతయ్యని తండ్రి చందాలు పోగు చేసి ఓ ఫారిన్ స్పెషలిస్టుకు చూపిస్తారు. అతను కాంతయ్యకు ఇక కళ్ళు వచ్చే అవకాశం లేదంటాడు. ఈ మాట కాంతయ్యను చాలా మనోవేదనకు గురి చేస్తుంది.

**సుధామధురం** : సుధ అనే యువతి ఓ రోజు విశాఖపట్నంలోనున్న సీతారామయ్య ఇంటికి ఓ ప్రత్యేక ఆలోచనతో అడుగు పెడుతుంది. ఆ ఆలోచన సారాంశమేమిటంటే గతంలో తండ్రి ఉద్యోగరీత్యా సుధకుటుంబం సీతారామయ్య వాళ్ళ ఇంటిపక్కన ఉండడం జరిగింది. ఆ సమయంలో సీతారామయ్య కుటుంబంతో సుధ వాళ్ళ కుటుంబం చాలా సన్నిహితంగా ఉండేవారు. అప్పుడు సుధ చాలా చిన్నమ్మాయి. కొన్నాళ్ళ తరువాత సుధ వాళ్ళ కుటుంబం బదిలీపై ఏదో ఊరు వెళ్తారు. సుధకు యుక్తవయస్సు వచ్చేసరికి తల్లీదండ్రులిద్దరూ మరణిస్తారు. తల్లి మరణించేముందు సుధకు మంచి సలహానిస్తుంది. అదేమిటంటే సీతారామయ్య కుటుంబంనుంచి నేను ఎన్నో జీవిత విలువలు గ్రహించాననీ, నీవు కూడా అక్కడకు వెళ్ళి నీ జీవితానికవసరమైన జీవితవిలువలు నేర్చుకొమ్మని సలహా ఇస్తుంది. ఆ సలహా ప్రకారం, తల్లి మరణానంతరం సుధ సీతారామయ్య వాళ్ళ ఇంట్లో అడుగుపెడుతుంది. సీతారామయ్య సుధని మనస్పూర్తిగా ఆహ్వానించి ఇంట్లో అవసరమైన వసతి కల్పిస్తాడు. సీతారామయ్యవాళ్ళది ఛాందసకుటుంబం. ఇంట్లో అడుగుపెట్టేసరికి ఆ ఇంటి పరిస్థితి చాలా ఘోరంగా ఉంటుంది.

**ముగింపు**

బలివాడ కాంతా రావు ఒక అత్యంత ప్రముఖ సాహితిగా గుర్తించబడేవాడు. అతను సాహిత్యంలో విభిన్న శైలులతో రచనలు చేస్తున్నాడు, మరియు అవి అతని సాహిత్య సాధనను వెలువడిస్తాయి. అతను సాహిత్య రంగంలో వివిధ ప్రశంసలను సంపాదించినట్లు మరియు అవి అతని సాహిత్య పాఠాన్ని ఆధునిక సాహిత్య ప్రేమీలు మరియు పఠకుల మధ్య ప్రియమైనవిగా చూపిస్తాయి. అలాగే, అతని కృతులు సాహిత్య ప్రేములకు హృదయపూర్వక మనవి తీస్తున్నారు మరియు అవి అతని కాలంలో సాహిత్య కలలకు ఒక ఆదర్శ స్థానం కొలువుతున్నాయి.

**ఉపయుక్త గ్రంథాలు:**

1. తత్త్వశాస్త్ర నిఘంటువు. ఎం.రాజగోపాలరావు (సంకలనం) తెలుగుఅకాడమీ ప్రచురణ, హైదరాబాదు. 1978
2. తిక్కన్న కావ్యశిల్పం. డా॥కేతవరపు రామకోటిశాస్త్రి. వైఖరీప్రకాశనం, వరంగల్. జూన్ 1973.
3. తెలుగుకథారచయితలు. ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమి, హైదరాబాదు. 1982
4. తెలుగునవలా వికాసం. డా॥ మొదలి నాగభూషణశర్మ. నాట్యకళాప్రెస్, హైదరాబాదు. 1971
5. తెలుగునవల-సాహిత్యంలో మనోవిశ్లేషణ. డా॥కోడూరి శ్రీరామమూర్తి. కిరణ్ కిషోర్ పబ్లికేషన్స్, బొబ్బిలి. 1979

6. తెలుగునవలా సాహిత్యవికాసం. పుల్లాబొట్ల వెంకటేశ్వర్లు. వై.ఎస్.ప్రెస్, ఖమ్మం. 1984.
7. తెలుగునవలా సామాజికచైతన్యం. డా॥పి. సంజీవమ్మ, అభ్యుదయ రచయితల సంఘం, కడప. 1985
8. తెలుగునవలలో కుటుంబజీవనం. డా॥సి. ఆనందరామం. నవజ్యోతి పబ్లికేషన్స్, విజయవాడ.
9. తెలుగు నవలకు వెలుగురేఖలు. మాలపల్లి-వంశధారలు. డా॥గజ్జా యోహాన్ బాబు. దీప్తేజ పబ్లికేషన్స్, విశాఖపట్నం. మే 2003.
10. తెలుగు సాహిత్య విమర్శసిద్ధాంతాలు. ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న. దళిత సాహిత్య పీఠం. విశాఖపట్నం. 2014.